


## చికెన్ పాక్స్ వచ్చిన పిల్లలకు పరామర్శించి వైద్య చికిత్స అందించాలని

### ఏఎన్ఎం ను ఆదేశించిన కౌటాల సర్పంచ్, నక్క శంకర్



**మార్చ్ 5, సిర్పూర్(టి) నియోజకవర్గం.ప్రజా జ్యోతి--**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)నియోజకవర్గంలోని కౌటాల మండల పరిధిలోని నదీమబాద్ గ్రామంలో చికెన్ పాక్స్ వ్యాధితో బాధపడుతున్న పిల్లలను గురువారం గ్రామ సర్పంచ్ నక్క శంకర్ పరమర్శించారు.. వారు వెంటనే స్థానిక ఏఎన్ఎం కి సమాచారం అందించి, పిల్లలకు తగిన వైద్య చికిత్స అందించాలని ఆదేశించారు. గ్రామంలో వ్యాధి వ్యాప్తి నివారణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.

# ప్రైవేట్ ఉద్యోగుల భద్రతకు పెన్షన్ పథకం తీసుకొచ్చింది కాకా వెంకటస్వామి

### మంత్రి వివేక్ వెంకటస్వామి

**మంచిర్యాల, మార్చి 5 (ప్రజా జ్యోతి):**

ప్రైవేట్ రంగంలో పనిచేసే ఉద్యోగుల భద్రత కోసం పెన్షన్ పథకాన్ని తన తండ్రి కాకా వెంకటస్వామి తీసుకువచ్చారని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి డా. గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. హైదరాబాద్‌లోని నాంపల్లి తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ భవన్‌లో నిర్వహించిన తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగుల సంఘం డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో మంత్రి వివేక్ వెంకటస్వామి, తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం కలిసి డైరీని గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ, తన తండ్రి స్ఫూర్తితోనే గిగ్ వర్కర్ల కోసం ప్రత్యేక చట్టాన్ని




తీసుకువచ్చామని చెప్పారు. రానున్న అసెంబ్లీ సమావేశా ల్లో ఆ చట్టాన్ని అమలు చేసి గిగ్ వర్కర్ల భద్రత కోసం ప్రత్యేక బోర్డును ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కనీస వేతనాలను పెంచలేదని విమర్శించిన మంత్రి, కాంగ్రెస్ ప్రభుత్వం కనీస వేతనాలను పెంచేందుకు చర్యలు తీసుకుంటుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో ప్రైవేట్ ఉద్యోగుల పాత్ర కీలకమని, ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను తప్పకుండా అమలు చేస్తుందని తెలిపారు. ప్రైవేట్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను ముఖ్యమంత్రితో చర్చించి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాట్లాడిన ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ,



మంత్రి వివేక్ వెంకటస్వామి చొరవతోనే గిగ్ వర్కర్స్ చట్టం వచ్చిందని అన్నారు. కార్మికుల సంక్షేమం కోసం ఆయన నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. అలాగే బ్లూ కాలర్ వర్కర్ల సంక్షేమం కోసం ప్రభుత్వం మరింత చొరవ చూపాలని కోదండరాం విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని జిల్లాలో పకడ్బందీగా చేపట్టాలి

### కొమురం భీం జిల్లా కలెక్టర్ కే. హరిత

**మార్చ్ 5, సిర్పూర్ (టి) నియోజకవర్గం ప్రజా జ్యోతి**

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక ర్యక్రమాన్ని కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో పకడ్భందిగా చేపట్టాలని కలెక్టర్ కె. హరిత పేర్కొన్నారు. గురువారం అన్ని శాఖల అధికారులతో ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక ప్రత్యేక కార్యాచరణ పై కలెక్టర్ జూమ్ మీటింగ్ ద్వారా సమీక్షా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె హరిత మాట్లాడుతూ.. క్షేత్ర స్థాయిలో ప్రభుత్వ కార్యక్రమాల పై ఈ




నెల 6 నుండి జూన్ 12 వరకు 99 రోజుల పాటు ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.

## చైన్ స్నాచింగ్ కేసును ఛేదించిన పోలీసులు

### సీసీ కెమెరాలు,సాంకేతిక పరిజ్ఞానంతో నిందితురాలి పట్టివేత

**రామకృష్ణాపూర్,మార్చి 5 (ప్రజా జ్యోతి):**

రామకృష్ణాపూర్‌లో ఇటీవల జరిగిన చైన్ స్నాచింగ్ కేసును పోలీసులు ఛేదించి నిందితురాలిని అరెస్ట్ చేశారు. మార్చి 2న సింగరేణి ఏరియా ఆసుపత్రి సమీపంలో గాజంగి శ్రావణి అనే




మహిళ మెడలోని బంగారు పుస్తెలతాడు, మొబైల్ ఫోన్‌ను లాస్య అనే యువతి లాక్కొని పరారైంది. బాధితురాలి ఫిర్యాదు మేరకు రామకృష్ణాపూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# పెండింగ్ పనులను వేగవంతం చేయాలి





**: జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాలలో 'మంచిర్యాల శుభ్రత -- ప్రతి ఒక్కరి ఆరోగ్య భద్రత' కార్యక్రమం ప్రారంభం**

**మంచిర్యాల, మార్చి 5 (ప్రజా జ్యోతి):**
మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులను ఆదేశించారు. గురువారం పట్టణంలోని 32వ డివిజన్‌లో పర్యటించిన ఆయన అభివృద్ధి పనుల పురోగతిని పరిశీలించి అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ప్రారంభించిన "మంచిర్యాల శు భ్రత -- ప్రతి ఒక్కరి ఆరోగ్య భద్రత, మన నగర అభివృద్ధికోసం పాలన యంత్రాంగం మీ ముందుకు" కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ రమ్య--మహేష్‌లతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జి. అన్వేష్ కూడా పాల్గొన్నారు.డివిజన్‌లోని పలు ప్రాంతాలను సందర్శించిన కలెక్టర్, మురికి కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, రోడ్ల పక్కన పెరిగిన చెత్త, మొక్కలను తొలగించాలని అధికారులకు సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన స్పష్టం చేశారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈ నెల 5 నుంచి ఏప్రిల్ 24, 2026 వరకు మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో "మంచిర్యాల శుభ్రత -- ప్రతి ఒక్కరి ఆరోగ్య భద్రత" అనే ప్రత్యేక కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా డివిజన్ల వారీగా పాలన యంత్రాంగం ప్రజల వద్దకు వెళ్లి పరిశుభ్రత, పారిశుద్ధ్య కార్యక్రమాలపై అవగాహన కల్పించనుంది.ఈ సందర్భంగా మేయర్ ధర్ని మధుకర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్య భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ పరిశుభ్రతపై పలు చర్యలు చేపడుతోందని తెలిపారు. నగర అభివృద్ధి కోసం చేపడుతున్న ఈ కార్యక్రమానికి ప్రజలు కూడా సహకారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, నగరపాలక సంస్థ మేనేజర్ కరుణాకర్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసం పథకం అమలు చెయ్యాలి,రాష్ట్ర బడ్జెట్ లో ప్రత్యేక నిధులు కేటాయించాలి

**4 వేల రూపాయల నిరుద్యోగ భృతి నిరుద్యోగ యువతకు అందించాలి**

**డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గోడిసెల కార్తీక్**

**మార్చ్ 5, సిర్పూర్ (టి) నియోజకవర్గం.ప్రజా జ్యోతి:-**

**-**

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం జరిగిన తెలంగాణ మలిదశ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన యువతకు ఉద్యోగం, ఉపాధి కల్పిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఏర్పడి నేటికి రెండు సంవత్సరాలు పైగా గడుస్తున్నా హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ లోని ఒక్క హామీని కూడా అమలు చేయకపోవడం యువతకు మోసం చేయడం అని డి.వై.ఎఫ్.ఐ జిలా కార్యదర్శి గోడిసెల కార్తీక్ అన్నారు, హైద్రాబాద్ యూత్ డిక్లరేషన్ కు సంబంధించిన హామీలను ప్రస్తావించడం జరిగింది. అందులో ముఖ్యంగాఅమరవీరుల కుటుంబానికి 25 వేల పింఛను,ఉద్యమకారులపై వేసిన కేసులు రద్దు చేసి, ఉద్యమకారుల గుర్తింపు కార్డు లు ఇవ్వడం.ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోనే రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ చెయ్యడం. ఎస్.సి, ఎస్.టి, బి .సి, మైనార్టీ బ్యాక్లాగ్ పోస్ట్ ల భర్తీకి ప్రతీ ఏడాది జూన్ 2 జాబ్ క్యాలెండర్ విడుదల చేసి సెప్టెంబర్ 17 న నియామక పత్రాలు అందచేస్తా మనడం.నిరుద్యోగ యువతకు ప్రతినెల నిరుద్యోగ భృతి 4 వేల రూపాయలు, అదేవిధంగా ఐ.ఐ.ఐ.టి బాసర తరహాలో 4 ఇంట్రిగేటెడ్ యూనివర్సిటీలు ఏర్పాటు, చేయడంతో పాటు యువత సమస్యను పరిష్కరించ డానికియూత్ కమీషన్ ఏర్పాటు, చేసి 10 లక్షల వడ్డీ లేని రుణాల ఇచ్చే బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుందని ఈ లాంటి ఎన్నో హామీలు ప్రకటించినప్పటికీ ఒక్క హామీని కూడా అమలు చెయ్యలేని చేతకానీ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని అన్నారు. భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య ( డివైఎఫ్ఐ ) జిల్లా కార్యదర్శి గోడిసెల కార్తీక్ తీవ్రంగా విమర్శించారు.. కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని డి.వై.ఎఫ్.ఐ జిల్లా కార్యాలయం లో నిర్వహించిన సమావేశంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గొడిసెల కార్తీక్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలు గుప్పించారు.జిల్లాలో పరిశ్రమలు ఏర్పాటుచేసి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో డి.వై.ఎఫ్.ఐ జిలా అధ్యక్షుడు గెడం టికానంద్, జిలా సహాయ కార్యదర్శి దుర్గం రాజ్ కుమార్,జిలా ఉపాధ్యక్షుడు దుర్గం నిఖిల్, ఆత్మకూరి సతీష్, జిలా కమిటీ సభ్యురాలు కుందరాం మంజుల, తదితరులు పాల్గొన్నారు.



# నూతన గృహంలో సుఖసంతోషాలు కలగాలి: శ్యామ్ నాయక్



**గుర్నులే నారాయణ నూతన గృహప్రవేశానికి హాజరైన అజ్మీరా శ్యామ్ నాయక్**

**ఆసిఫాబాద్ టౌన్ మార్చ్ 5 ప్రజా జ్యోతి**
వాంకిడి మండలం లంజన్ వీర గ్రామంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గుర్నులే నారాయణ--లక్ష్మీబాయి దంపతులు, అలాగే ఉప సర్పంచ్ గుర్నులే విఠల్--కౌసల్య దంపతులు నూతనంగా నిర్మించుకున్న ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఆసిఫాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి అజ్మీరా శ్యామ్ నాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన గృహ యజమానులను అభినందిస్తూ, వారి కుటుంబ సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. కొత్త ఇంటిలో ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో కుటుంబ సభ్యులు అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మంగ, కౌన్సిలర్ అబ్దుల్లా, వాంకిడి కాంగ్రెస్ యువ నాయకుడు మరియు ఉప సర్పంచ్ దీపక్ ముండే, సీనియర్ నాయకులు ఎం.డి. నిజాం, సుధాకర్, పెంటయ్యతో పాటు వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో అవినీతి అరికట్టాలి: కేవీపీఏస్

**వసతి గృహాల్లో అక్రమ నియామకాలపై విచారణ కోరుతూ వినతిపత్రం**



**ఆసిఫాబాద్ టౌన్ మార్చ్ 5 ప్రజా జ్యోతి**
ఆసిఫాబాద్ జిల్లా కలెక్టరేట్‌లోని సాంఘిక సంక్షేమ అభివృద్ధి అధికారి కార్యాలయంలో గురువారం కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఏస్ ) ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. జూనియర్ అసిస్టెంట్ వెంకటేష్‌కు సంఘం ప్రతినిధులు ఈ వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా కేవీపీఏస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్ మాట్లాడుతూ జిల్లాలోని సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాల్లో నాలుగో తరగతి ఉద్యోగుల నియామకాలలో అవకతవకలు జరిగాయని ఆరోపించారు. ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా కొంతమంది వసతి గృహాల్లో అక్రమంగా నియామకాలు జరిగినట్టు తమ దృష్టికి వచ్చిందన్నారు. నియామకాల ప్రక్రియలో ఎలాంటి నియమాలు పాటించకుండా ఏకపక్షంగా వ్యవహరించినట్టు సమాచారం ఉందని పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో అక్రమ నియామకాలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో కేవీపీఏస్ జిల్లా ఉపాధ్యక్షుడు మస్కే నాగేష్, జిల్లా సహాయక కార్యదర్శి డోంగ్రే మహేశ్వర్, జిల్లా కమిటీ సభ్యుడు గుర్లే మహేష్ తదితరులు పాల్గొన్నారు

# చైన్ స్నాచింగ్ కేసును ఛేదించిన పోలీసులు

బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ పర్యవేక్షణలో పోలీసులు రెండు బృందాలుగా ఏర్పడి సీసీ కెమెరాలు, సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో నిందితురాలి ఆచూకీ కనుగొన్నారు.నిందితురాలు శ్రీరాంభట్ల మనస్విని అలియాస్ అనూష, యస్మిన్, లాస్య (22)ను మంచిర్యాల ముఖారం చౌరస్తా వద్ద దొంగిలించిన సొత్తును అమ్మేందుకు వచ్చిన సమయంలో రామకృష్ణాపూర్ ఎస్సై జె. శ్రీధర్,పోలీసు సిబ్బంది అదుపులోకి తీసుకున్నారు. ఆమె వద్ద నుంచి బంగారు పుస్తెలతా డు, మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు.ఈ కేసును ఛేదించడంలో కీలక పాత్ర పోషించిన ఎస్సై శ్రీధర్,పోలీసు సిబ్బందిని అధికారులు అభినందించారు.

# అత్యవసర సేవల అంబులెన్సుల తనిఖీ



**ఆసిఫాబాద్ టౌన్ మార్చ్ 5 ప్రజా జ్యోతి**

వాంకిడి మండల కేంద్రంలో ఉన్న 10, 108 మరియు 102 అత్యవసర సేవల అంబులెన్సులను ఆదిలాబాద్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ సామ్రాట్ మరియు 108 డిస్ట్రిక్ మేనేజర్ మరుగు నరేష్ యాదవ్ గారు ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ తనిఖీలో మెడికల్ స్టాక్, మెడికల్ ఎక్విప్మెంట్స్ వర్కింగ్ కండిషన్ రికార్డులను సమగ్రంగా పరిశీలించారు.వేసవికాలంలో వడదెబ్బ కేసులు ఎక్కువగా వచ్చే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకుని, అన్ని అంబులెన్సుల్లో డ్రగ్ చిల్లర్స్, ఐస్ ప్యాక్స్‌లను సరియైన రీతిలో ఉంచి నిర్వహించాల్సిన సూచనలు ఇచ్చారు. అలాగే, 102 అంబులెన్స్ ద్వారా మండల ప్రజలకు అందుతున్న సేవల గురించి తెలుసుకోవడం జరిగింది.కాల్స్ వచ్చిన వెంటనే అంబులెన్సులు తక్షణమే బయలుదేరేలా సిబ్బందికి ఆదేశాలు జారీ చేయబడ్డాయి. ఈ కార్యక్రమంలో 108 మెడికల్ టెక్నీషియన్ ప్రవీణ్, అమృత రావు, పైలెట్ భీమ్రావు, రమేష్, 102 పైలెట్ సీతారాం పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని జిల్లాలో పకడ్బందీగా చేపట్టాలి

కార్యచరణకు సంబంధించిన కార్యక్రమాలపై వివిధ శాఖల ఆధ్వర్యంలో చేపట్టాల్సిన ప్రగతి ప్రణాళికల ను రూపొందించాలన్నారు.ఈ 99 రోజుల కార్యక్రమాలు ప్రధానంగా 10 అంశాలపై కొనసాగుతాయన్నారు. మార్చి 6 నుండి 15 వరకు గ్రామాలలో మున్సిపాలిటీలు, ప్రభుత్వ కార్యక్రమాలలో పారిశుధ్య పనులు చేపట్టాలన్నారు. పెండింగ్ ఫైళ్ళ పరిష్కార కార్యక్రమం చేపట్టాలన్నారు. మార్చి 8 న ప్రపంచ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, వార్డు సభ్యులు, మున్సిపల్ కౌన్సిలర్లు చైర్మన్ లు శాసన సభ్యులు, శాసన మండల సభ్యుల భాగస్వామ్యంతో ఘనంగా నిర్వహించాలన్నారు.

# గ్రామాభివృద్ధిపై సమీక్ష



**జైపూర్, మార్చి 5: ప్రజా జ్యోతి**

జైపూర్ మండలంలోని వేలాల గ్రామపంచాయతీలో గ్రామాభివృద్ధి పనులపై గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ దేగ స్వప్న నగేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో పంచాయతీ కార్యదర్శి రాకేష్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ స్వప్న నగేష్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గ్రామంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలని తెలిపారు.సమావేశంలో ఉపాధి హామీ పనులు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, గ్రామ నర్సరీ నిర్వహణ, మంచినీటి సరఫరా, వేసవికాలం దృష్ట్యా తీసుకోవాల్సిన చర్యలు వంటి అంశాలపై చర్చించారు. అలాగే గ్రామంలో పారిశుధ్య నిర్వహణ, డ్రైనేజీల పూడికలు తొలగించడం, ముళ్లపొదలను తొలగించడం వంటి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని నిర్ణయించుకున్నట్లు వారు తెలిపారు.



# నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలి





**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల, మార్చి 5 (ప్రజా జ్యోతి):**

అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా చేపట్టిన నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులను ఆదేశించారు. గురువారం చెన్నూర్ మండలంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను ఆయన రిశీలించారు.ఈ సందర్భంగా చెన్నూర్ మండలంలో నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల పనులను పరిశీలించిన కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యా రంగాన్ని బలోపేతం చేయడానికి అనేక కార్యక్రమాలు చేపడుతోందన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్య అందించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ నేపథ్యంలో డిగ్రీ కళాశాల నిర్మాణ పనుల ను వేగంగా పూర్తిచేయాలని అధికారులను సూచించారు. మండలంలోని సోమనపల్లి గ్రామంలో రూ.200 కోట్ల వ్యయంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షి యల్ పాఠశాల స్థలాన్ని చెన్నూర్ మండల తహసిల్దార్ మల్లికార్జున్‌తో కలిసి సందర్శించారు. పాఠశాల నిర్మాణ పనులను త్వరగా ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అనంతరం చెన్నూర్ పట్టణంలో నిర్మాణం లో ఉన్న 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి పనులను పరిశీలించి పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. స్థానిక ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం ఆసుపత్రి నిర్మాణాన్ని చేపట్టిందని, గుత్తేదారులతో సమన్వయం చేసుకుని పనులను త్వరగా పూర్తిచేయాలని తెలిపారు. ఆసుపత్రి ప్రహరీ గోడతో పాటు పెండింగ్ పనులను నిరంతరం పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్ అదనపు తరగతి గదులు, భోజనశాల నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం కింద మెనూ ప్రకారం సకాలంలో పౌష్టికాహారం అందించాలని, వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. 9వ తరగతి విద్యార్థులతో మాట్లాడి పాఠ్యాంశాలను బోధించి వారి అభ్యాస సామర్థ్యాలను పరిశీలించారు. అనంతరం కోటపల్లి మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో జరుగుతున్న అదనపు తరగతి గదులు, భోజనశాల, వంటశాల నిర్మాణ పనులను మండల తహసిల్దార్ రాఘవేంద్ర, మండల పరిషత్ అభివృద్ధి అధికారి నాగేశ్వర్ రెడ్డితో కలిసి పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థినులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన నాణ్యత, తరగతి గదులు, భోజనశాల పరిస్థితులను పరిశీలించారు. అలాగే మండల తహసిల్దార్ పరిధిలో భూభారతి దరఖాస్తులను పెండింగ్ లేకుండా పరిష్కరించాలని సూచించారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రతిరోజు తమ పరిధిలో పారిశుద్ధ్య నిర్వహణ పనులు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలను గ్రామ సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులతో సమన్వయం చేసుకుంటూ పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల సమస్యలను పరిష్కరించకుంటే సమ్మెకు పిలుపునిస్తాము



**- సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్, ఏఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య**

**మంచిర్యాల, మార్చి 5 (ప్రజా జ్యోతి):**
కార్మికుల సమస్యలను పరిష్కరించకుంటే సమ్మెకు పిలుపునిస్తామని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటియుసి)అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య స్పష్టం చేశారు .స్ట్రక్చర్ కమిటీ సమావేశాల్లో ఒప్పుకున్న డిమాండ్ లను అమలు చేయాలని, ఏసిబి కేసుతో సంబంధం లేకుండా మెడికల్ బోర్డును వెంటనే నిర్వహించాలని, మారుపేర్ల సమస్య పరిష్కరించాలని, పెర్క్స్ పై ఇన్ కంటాక్స్ యాజమాన్యమే చెల్లించాలని కోరారు . గురువారం జరిగిన ఏఐటియుసి కేంద్ర కమిటి సమావేశంలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్, ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్ లు ముఖ్య అథితులుగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఏఐటియుసి కేంద్ర కమిటి సమావేశంలో జరిగిన వివరాలను తెలిపారు ఏఐటియుసి కేంద్ర కమిటి సమావేశంలో జరిగిన వివరాలను వారు వెల్లడించారు. సింగరేణి యాజమాన్యం గుర్తింపు సంఘం ఏఐటియుసితో నవంబర్ 2024 , మార్చి 2025 లో జరిగిన స్ట్రక్చర్ కమిటీ సమావేశాల్లో పలు డిమాండ్ లను అంగీకరించి అమలు చేయడం లేదని ,. ముఖ్యంగా స్వంత ఇంటి పథకాన్ని, పెర్క్స్ పై ఇన్ కం టాక్స్ చెల్లింపు లపై సర్క్యులర్ లను జారీ చేయకుండా కార్మికులను మోసం చేస్తుందని , మెడికల్ బోర్డు ను ఏసిబి విచారణ పేరుతో నిలిపి వేశారన్నారు . అనారోగ్యం వల్ల కార్మికులు చాలా మంది మెడికల్ బోర్డు కు దరఖాస్తు చేసుకొని సంవత్సరాలు గడిచినా ఇప్పటి వరకు మెడికల్ బోర్డు కు పిలువ కుండా కాలయాపన చేస్తూ కార్మికులను యాజమాన్యం ఇబ్బందులకు గురి చేస్తున్నారని బిమర్శించారు .. మారుపేర్ల విజిలెన్స్ కేసుల కార్మికుల డిపెండెంటు లకు ఉద్యోగాలు ఇవ్వకుండా యాజమాన్యం సమస్య రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో ఉందని పరిష్కారం చూపకుండా నిర్లక్ష్యం చేయడం వల్ల వారికి ఉద్యోగాలు రావడం లేదన్నారు . జనరల్ సమ్మె లో పాల్గొన్న కాంట్రాక్టు కార్మికుల నుంచి జీతం రికవరీ చేస్తామని యాజమాన్యం ఆదేశాలు జారీ చేసిందని, దానిని వెంటనే రద్దు చేసి రికవరీ చేయొద్దని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం సింగరేణికి కొత్త గనులు ఇవ్వకుండా తెలంగాణలో ఉన్న సింగరేణి సంస్థను నిర్వీర్యం చేస్తుందని , వేలంతో సంబంధం లేకుండా తెలంగాణలో ఉన్న కొత్త గనులు సింగరేణికి కేటాయించాలని డిమాండ్ చేశారు. సింగరేణి లో మైనింగ్, క్లరికల్, ట్రేడ్స్ మెన్ ల సమస్యలను పరిష్కరించాలని, కార్మికుల సమస్యలను పరిష్కరించకుంటే సింగరేణి వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని, లేకుంటే సమ్మెకు పిలుపునిస్తామన్నారు. ఈ సమావేశంలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి అదనపు ప్రధాన కార్యదర్శి మిర్యాల రంగయ్య, ఉప ప్రధాన కార్యదర్శులు కే.సారయ్య, వై.వి.రావు, ముస్కె సమ్మయ్య, మడ్డి ఎల్లా గౌడ్, కే.వీరభద్రం, కేంద్ర కమిటీ సభ్యులు అక్బర్ అలీ, కవ్వంపల్లి స్వామి, కందుకూరి రాజారత్నం, నాయకులు బాజీ సైదా, మల్లికార్జున్, రాంగోపాల్, రమేశ్, తిరుపతి, మల్లేష్, జీగురు రవిందర్, ఎం.ఆర్.సి రెడ్డి, రంగు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఇన్స్పైర్ మానక్ అవార్డుకు మందమర్రి విద్యార్థి ఎంపిక

**- టి.జి.ఎస్.డబ్ల్యూ.ఆర్.జె.సి--బి, మంచిర్యాల విద్యార్థి ముప్పిడి రామ్ చరణ్ ప్రతిభ**

**మంచిర్యాల, మార్చి 5 (ప్రజా జ్యోతి):**
విజ్ఞాన, సాంకేతిక రంగాల్లో విద్యార్థుల సృజనాత్మక ఆలోచనలను ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వ విజ్ఞాన సాంకేతిక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇన్స్పైర్ మానక్ అవార్డు (ఇన్స్పైర్ మానక్ అవార్డు)--2025--26కు టి.జి.ఎస్.డబ్ల్యూ.ఆర్.జె.సి--బి, మంచిర్యాల పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థి ముప్పిడి రామ్ చరణ్ ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలిపారు.మందమర్రి పట్టణానికి చెందిన పాల వ్యాపారి మల్లేష్ -- సరిత దంపతుల కుమారుడైన రామ్ చరణ్ తన వినూత్న ఆలోచనతో ఈ ప్రతిష్టాత్మక పథకానికి ఎంపిక కావడం గర్వకారణమని పేర్కొన్నారు. విజ్ఞాన మరియు సాంకేతిక శాఖ (డిపార్ట్మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ) నిర్వహిస్తున్న ఈ పథకం ద్వారా పాఠశాల విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, సృజనాత్మకత, ఆవిష్కరణలను ప్రోత్సహించడం లక్ష్యంగా ఉందన్నారు.ఎంపికలో భాగంగా రామ్ చరణ్ సమర్పించిన వినూత్న ఆలోచన ఆధారంగా శాస్త్ర ప్రాజెక్ట్ లేదా మోడల్ రూపొందించేందుకు 10 వేల మొత్తాన్ని విద్యార్థి బ్యాంకు ఖాతాలో జమ చేయనున్నట్లు తెలిపారు.జాతీయ స్థాయి కార్యక్రమానికి తమ పాఠశాల విద్యార్థి ఎంపిక కావడం గర్వకారణమని, ఈ విజయం విద్యార్థుల్లో శాస్త్రీయ సృజనాత్మకతను పెంపొందించేందుకు పాఠశాల అందిస్తున్న ప్రోత్సాహాన్ని ప్రతిబింబిస్తోందని తెలిపారు.రాబోయే జిల్లా స్థాయి ఎగ్జిబిషన్ అండ్ ప్రాజెక్ట్ కాంపిటీషన్ (డిలేపీసీ) లో కూడా రామ్ చరణ్ చురుకుగా పాల్గొని పాఠశాలకు మరింత కీర్తి తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థి ముప్పిడి రామ్ చరణ్తో పాటు గైడ్ టీచర్ కె. రాజేశ్వర్ (పీజీటీ ఫిజికల్ సైన్స్) ను పాఠశాల తరపున అభినందించారు.




# గ్రామాల అభివృద్ధికి సమన్వయం అవసరం



**- ఎంపీవో శ్రీపతి బాపురావు**

**జైపూర్, మార్చి 5: ప్రజా జ్యోతి**
గ్రామాల అభివృద్ధి కోసం ప్రజాప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని జైపూర్ మండల ఎంపీవో శ్రీపతి బాపురావు సూచించారు. గురువారం మండలంలోని మిట్టపల్లి, కాన్కూర్ గ్రామాల సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఉపాధి హామీ పనులు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు, నర్సరీల నిర్వహణ, వేసవికాలంలో తాగునీటి సరఫరా, గ్రామాల పరిశుభ్రత తదితర అంశాలపై చర్చించారు. ముఖ్యంగా డ్రైనేజీల పూడికలు తొలగించడం, ముళ్లపొదలు నిర్మూలించడం, గ్రామాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మిట్టపల్లి సర్పంచ్ మనోహర్, వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా సుమన్ అరెస్ట్

**జాడి యేసయ్య**



**జైపూర్, మార్చి 5: ప్రజా జ్యోతి**
మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌ను అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని మాజీ ఎంపీపీ, బీఆర్ఎస్ నాయకుడు జాడి యేసయ్య విమర్శించారు. గురువారం జైపూర్ మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.క్యాతన్‌పల్లి మున్సిపాలిటీలో ఇటీవల జరిగిన కౌన్సిలర్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ సీపీఐతో పొత్తు పెట్టుకుని పోటీ చేసి గణనీయమైన ఫలితాలు సాధించిందన్నారు. మొత్తం 22 స్థానాల్లో బీఆర్ఎస్ 10, సీపీఐ 4 స్థానాలు గెలుచుకోవడంతో కూటమికి స్పష్టమైన ఆధిక్యం వచ్చినట్టు పేర్కొన్నారు.ప్రజల తీర్పు ప్రకారం బీఆర్ఎస్ సీపీఐ కూటమి కౌన్సిలర్లు చైర్మన్, వైస్ చైర్మన్ పదవులు చేపట్టాల్సి ఉండగా కాంగ్రెస్ పార్టీ అడ్డంకులు సృష్టించిందని ఆరోపించారు. ప్రజల అభిప్రాయాన్ని పట్టించుకోకుండా చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలను వాయిదా వేయించడం సరైంది కాదన్నారు.ఈ పరిణామాల మధ్య బాల్క సుమన్‌పై అక్రమ కేసులు నమోదు చేసి జైలుకు పంపడం ప్రజాస్వామ్య స్ఫూర్తిని దెబ్బతీసే చర్యగా పేర్కొన్నారు. మంత్రి గడ్డం వివేక్ రాజకీయ వైరం పక్కనబెట్టి ప్రజల తీర్పును గౌరవించాలని యేసయ్య సూచించారు.నియోజకవర్గ అభివృద్ధి, రైతుల సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం దృష్టి సారించాలని ఆయన కోరారు.

# ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక పకడ్బందీగా అమలు చేయాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**





**మంచిర్యాల, మార్చి 5 (ప్రజా జ్యోతి):**
ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక పకడ్బందీగా రూపొందించి పక్కాగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంచిర్యాల జిల్లాలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య తో కలిసి వివిధ శాఖల జిల్లా అధికారులతో 99 రోజుల ప్రణాళిక రూపకల్పనపై సమీక్షను గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంగన్వాడి సెంటర్లలో పోషణ ప్రణాళిక అమలు, డ్రాప్ అవుట్ పిల్లలను తిరిగి తీసుకురావడం, సామ్, మామ్ పిల్లల గుర్తింపు, సఖి సంబంధిత అంశాలపై ప్రణాళికలు సిద్ధం చేయాలని తెలిపారు. జిల్లా వెనుకబడిన తరగతుల, షెడ్యూల్డ్ కులాల, షెడ్యూల్ తెగల, మైనారిటీ సంక్షేమ శాఖల అధికారులు వారి ఆధ్వర్యంలోని సంక్షేమ వసతి గృహాలలో పారిశుద్ధ్యం, ఉపకార వేతనాలు, డైట్ చార్జీల పెంపుపై అవగాహన కల్పించడం, పిల్లల హాజరు శాతం పెంచడం, ఆయా శాఖల ఆధ్వర్యంలో కొనసాగుతున్న పథకాలపై అవగాహన కల్పించడం, లబ్ధిదారులను గుర్తించడం అంశాలపై కార్యచరణ రూపొందించాలని తెలిపారు. విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో నూతన సబ్ స్టేషన్ ల ఏర్పాటు, గృహ జ్యోతి పథకం అమలు, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రోగ్రెసివ్ ఫార్మర్స్ గుర్తింపు, సందర్శన, భూసార ఆరోగ్య కార్డు, పంట మార్పిడి, సోలార్ పంపుల ఏర్పాటు, రైతులతో శాస్త్రవేత్తల సమావేశం, పప్పుధాన్యాల పంటలను ప్రోత్సహించడం వంటి అంశాలపై ప్రణాళిక రూపొందించాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో శిశు మరణాల నియంత్రణ, ఆసుపత్రులలో ప్రసవాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఆరోగ్య ఉప కేంద్రాలు, బస్తీ దవాఖానలు, పాఠశాలల సందర్శన, ప్రభుత్వ వైద్యశాలలు, నాణ్యత ప్రమాణాలు పెంపొందించడం, ప్రపంచ ఆరోగ్య దినోత్సవం, డ్రగ్ కంట్రోల్ రెగ్యులేటరీ, డిజిటల్ హెల్త్ కార్డ్స్ జారీ చేయడం, హెచ్ పి వి వ్యాక్సినేషన్ తదితర అంశాలపై పకడ్బందీగా కార్యచరణ రూపొందించాలని తెలిపారు. జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయం, జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయం ఆధ్వర్యంలో పారిశుద్ధ్య నిర్వహణ, త్రాగునీరు, పన్నుల వసూలు, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్, పల్లె ప్రకృతి వనాలు, బృహత్ పల్లె ప్రకృతి వనాల నిర్వహణ, సెగ్రిగేషన్ షెడ్ల నిర్వహణ వంటి అంశాలు, గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో కూలీల నిర్వహణ, మెటీరియల్ కాంపోనెంట్ వినియోగం, మూత్రశాలలు, కిచెన్ షెడ్ల నిర్మాణం, ప్లాంటేషన్ ప్రోగ్రాం, సామాజిక ఇంకుడు గుంతల నిర్వహణ, జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో పేరెంట్ టీచర్ సమన్వయ సమావేశం, అసంపూర్తిగా ఉన్న నిర్మాణాల పురోగతి, మండల స్థాయిలో సౌకర్యాల కల్పన తదితర అంశాలపై కార్యచరణ రూపొందించాలని తెలిపారు. గృహ నిర్మాణ సంస్థ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్ల పనులు త్వరితగతిన పూర్తయ్యేలా ప్రణాళిక రూపొందించాలని, రవాణా శాఖ ఆధ్వర్యంలో కంటిచూపు పరీక్షలు నిర్వహణ, ఎక్కువ సంఖ్యలో వాహనాలు ఆగే ప్రదేశాలలో డ్రైవర్లకు అవగాహన కల్పించడం, డ్రంక్ అండ్ డ్రైవ్ పై కఠినంగా వ్యవహరించడం, రోడ్డు ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవడం, జిల్లా పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో చేయబడిన నూతన రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీ వివరాలు, గ్రామపంచాయతీ, మున్సిపల్ వార్డుల వారిగా వివారాలతో సిద్ధం చేయాలని తెలిపారు. జిల్లా అధికారులు తమ పరిధిలోని కార్యాలయంలో, కార్యాలయాల పరిసరాలలో పారిశుధ్యం నిర్వహణ, పెండింగ్ లో ఉన్న ఫైల్స్ క్లియర్ చేయడం వంటి వాటిని పూర్తి చేయాలని, అంతర్గత సమావేశాలు నిర్వహించి 99 రోజుల ప్రణాళిక తయారు చేసి, పక్కాగా అమలు అయ్యేలా సిద్ధంగా ఉండాలని వివరించారు . ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్య నిర్వహణ ప్రతి ఒక్కరికి బాధ్యత








**నస్పూర్,మార్చి5, ప్రజా జ్యోతి**
పారిశుధ్య నిర్వహణ ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని, భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నస్పూర్ ప్రాంతంలో గల 32వ డివిజన్ లో మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అన్వేష్, మేయర్ ధర్ని మధుకర్ డిప్యూటీ మేయర్ చల్లా రమ్య లతో కలిసి మంచిర్యాల శుభ్రత – ప్రతి ఒక్కరి ఆరోగ్య భద్రత కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పారిశుద్ధ్యం ప్రతి ఒక్కరి బాధ్యత అని, పరిశుభ్రత పాటించడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమం కొరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి నిధులు మంజూరు చేయడం జరిగిందని, వచ్చే 99 రోజులలో కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేసే విధంగా కార్యచరణ రూపొందించడం జరిగిందని తెలిపారు. మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలలో మాత్రమే కాకుండా అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో పారిశుద్ధ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, పారిశుద్ధ్య మాత్రమే కాకుండా ఆ ఏ కార్యాలయాలలో పెండింగ్ లో ఉన్న జనన, మరణ, భవన నిర్మాణ, ఇతర ధ్రువపత్రాలకు సంబంధించి ఫైళ్ళ క్లియరెన్స్ కొరకు చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. అధికారులు, సిబ్బంది ప్రజాప్రతినిధులను, ప్రజలను భాగస్వామ్యం చేసుకుంటూ పనులను పూర్తి చేయాలని తెలిపారు. పారిశుద్ధ్య సిబ్బంది ప్రతిరోజూ ప్రతి ఇంటింటి నుండి తడి, పొడి చెత్తను వేరువేరుగా సేకరించి డంపింగ్ యార్డ్ కు తరలించాలని, ఉపయోగకరమైన చెత్తను వేరు చేసి సెగ్రిగేషన్ షెడ్ కు తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గృహాలు, పరిశ్రమలు, మార్కెట్ ప్రాంతాలలో చెత్తను రోడ్లపై, మురుగు కాలువలలో వేసినట్లయితే చర్యలు తీసుకోవడం జరుగుతుందని, రోడ్లు, మురుగు కాలువలు శుభ్రం చేయడం, వీధి దీపాల మరమ్మత్తులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ప్రజలు స్వచ్ఛందంగా శుభ్రత కార్యక్రమంలో పాల్గొన్నట్లయితే కార్యక్రమం విజయవంతం అవుతుందని, ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో శుభ్రత కార్యక్రమాన్ని విజయవంతం చేసి అందరికీ ఆదర్శంగా నిలవాలని తెలిపారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మాట్లాడుతూ శుభ్రత కార్యక్రమంలో భాగంగా మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 60 డివిజన్ లలో ప్రత్యేక డ్రైవ్ చేపట్టడం జరుగుతుందని, మున్సిపల్, విద్యుత్, త్రాగునీరు సంబంధిత శాఖల సమన్వయంతో చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ముందు రోజు డివిజన్లో పర్యటించి నెలకొన్న సమస్యలను గుర్తించి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మంచిర్యాల పట్టణంలోని ఫంక్షన్ హాల్ లు, హాస్పిటల్ లు, వ్యాపార సముదాయాలు, మద్యం దుకాణాల నిర్వాహకులు శుభ్రత విషయంలో నిబంధనలు పాటించాలని, ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు.నస్పూర్ మండలం తీగల్ పహాడ్ పరిధిలోని మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల భవన నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.అనంతరం నస్పూర్ మండల కేంద్రంలో గల ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల గోదామును జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రావు, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాసరావు దేశ్ పాండే, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి త్రైమాసిక పరిశీలనలో భాగంగా సందర్శించారుఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఆదేశానుసారం ఇందిరమ్మ గృహ ప్రవేశం లో పాల్గొన్న కౌన్సిలర్లు



**ఖానాపూర్ మార్చ్ 5 (ప్రజా జ్యోతి )**

ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జపటేల్ ఆదేశానుసారం పట్టణంలోని 12వ వార్డులో నిర్మించిన ఇందిరమ్మ గృహప్రవేశానికి కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరై లబ్ధిదారుల్ని ఘనంగా సన్మానించారు పూర్తిస్థాయిలో నిర్మాణం జరిగిన ఇందిరమ్మ ఇంటిని 11వార్డు కౌన్సిలర్ మాజీ మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యం 7వార్డ్ కౌన్సిలర్నిమ్మల రమేష్ పార్టీ కార్యదర్శి షబ్బీర్ పా షలు కలిసి ప్రారంభించారు ఈ మేరకు లబ్ధిదారురాలు శ్రీమతి చెల్లా లత కాంగ్రెస్ నాయకులను సత్కరించి గృహప్రవేశానికి విచ్చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు సయ్యద్ అయుబ్ శేషాద్రి కమల్ రాజ్ విజేందర్ తదితరులు పాల్గొన్నారు ఎమ్మెల్యే చల్వతో సొంత ఇంటి కల నెరవేరిందని ఇందిరమ్మ లబ్ధిదారు లత సంతోషం వ్యక్తం చేశారు



## గ్రామాల ప్రగతి ప్రథమ కర్తవ్యం కావాలి



**-ఎంపీడీవో ఎల్ రమేష్**

**బోథ్, మార్చ్ 5 (ప్రజా జ్యోతి)**

బోథ్ మండల కేంద్రంలోని రైతు వేదికలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంపై నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులకు సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ ఎల్ రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని గ్రామాల అభివృద్ధి ప్రజా ప్రతినిధుల ప్రథమ కర్తవ్యం కావాలని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలోని సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం కృషి చేస్తే అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు ,ఈజీఎస్ సిబ్బంది ,మండల అధికారులు పాల్గొన్నారు.



## అదిలాబాద్ అభివృద్ధికి మ రింత కృషి చేయాలి

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 5, (ప్రజా జ్యోతి)**

ఆదిలాబాద్ జిల్లాను అభివృ ద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తు న్నారని, మరింత అభివృద్ధికి కృషి చేయాలని సనాతన హిందూ ఉత్సవ సమితి స భ్యులు జిల్లా కలెక్టర్ రాజర్షి షాను కోరారు. జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టి రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా గురువారం సాయంత్రం క్యాం పు కార్యాలయంలో సమితి సభ్యులు కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలిసి అభినంద నలు తెలిపారు. హోలీ పండు గ సంప్రదాయం



ప్రకారం చక్కె ర బిళ్లల హారం, గులాబీ పూ లు అందించి శుభాకాంక్షలు తె లియజేశారు. అలాగే హోలీ పండుగ శు భాకాంక్షలు తెలి పారు. ఈ సందర్భంగా సమితి ఆధ్వర్యంలో ధార్మిక, సాంస్కృ తిక కార్యక్రమాలను మరింత గా నిర్వహిస్తూ ప్రజల్లో ఆధ్యా త్మికతను



పెంపొందించాలని కలెక్టర్ సూచించినట్లు సమితి అధ్యక్షుడు ప్రమోద్ కుమార్ ఖత్రి తెలిపారు. ఈ కార్యక్ర మంలో కోశాధికారి రేణిగుంట రవీందర్, సమానపల్లి నర్సిం లు, మీసాల స్వామి, మామి డి రాజు, కిషన్, అశోక్ రెడ్డి, ఉరాడే సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

## యెంధా గ్రామంలో కమ్యూ నిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వా హణ

**గుడుంబా పై ప్రత్యేక డ్రైవ్ -- 10 లీటర్ల గుడుంబా స్వాధీ నం, రెండు కేసులు నమోదు**

**నంబర్ ప్లేట్లు లేని 5 బైకులు స్వాధీనం**

**అక్రమ కార్యకలాపాలపై కఠిన చర్యలు తప్పవు అని హెచ్చరి క ఉట్నూర్ సిఐ ఎం ప్రసాద్**

**ఉట్నూర్, మార్చి 5,( ప్రజా జ్యోతి)**

ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణ కోసం ఉట్నూర్ మం డలం యెంధా గ్రామంలో పోలీ సులు కార్డెన్ అండ్ సెర్చ్ ఆప రేషన్ నిర్వహించారు. ఉట్నూ ర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం ప్రసా ద్ ఆధ్వర్యంలో ఉట్నూర్ ఎ స్సై గుంపుల విజయ్ , ఇంద్ర వెల్లి ఎస్సై ఈ సాయన్న , నా ర్నూర్ ఎస్సై



శ్రీ సాయి,మొత్తం 18 మంది పోలీసు సిబ్బంది తో గ్రామంలో విస్తృతంగా తని ఖీలు చేపట్టారు. ఈ సందర్భం గా అక్రమంగా తయారు చేస్తు న్న గుడుంబాపై ప్రత్యేక దృష్టి సారించి తనిఖీలు నిర్వహించ గా 10 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకొని రెండు కే సులు నమోదు చేయడం జరి గిందని తెలిపారు. అలాగే నం బర్ ప్లేట్లు లేకుండా సంచరిస్తు న్న 5 మోటార్ సైకిళ్లను కూడా పోలీసులు స్వాధీనం చేసుకు న్నారు. గ్రామస్థులతో సమా వేశమై గుడుంబా తయారీ, గంజాయి,



ఇతర మాదకద్ర వ్యాలకు దూరంగా ఉండాలని పోలీసులు సూచించారు. గ్రా మాల్లో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడ కుండా శాంతి భద్రతలకు సహ కరించాలని కోరారు. ప్రజలు ఎవరైనా అనుమానాస్పద వ్య క్తులు లేదా అక్రమ కార్యకలా పాల గురించి సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచిం చారు. ప్రజల రక్షణ, భద్రత కోసం ఇటువంటి కమ్యూనిటీ కాం టాక్ట్ కార్యక్రమాలు (కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్లు) కొన సాగుతాయని తెలిపారు.

## రాజ్యసభకు వేం నరేందర్ రెడ్డి

**సీఎం రేవంత్ రెడ్డి కి, రాహుల్ గాంధీ కి కృతజ్ఞతలు తెలిపిన - ఆడే గజేందర్**

**నేరడిగొండ మర్చి 05 ( ప్రజాజ్యోతి ):**

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, సీఎం రేవంత్ రెడ్డి, సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి కి రాజ్యసభకు పంపించేందుకు పార్టీ అధిష్టాన నిర్ణయం పట్ల బోథ్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్ హర్షం వ్యక్తం చేశారు.సీఎం రేవంత్ రెడ్డి కి, కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ కి, పార్టీ అధిష్టానానికి ఈ సందర్భంగా ఆడే గజేందర్ ధన్యవాదాలు తెలిపారు.





## ఉన్నత చదువులకు ఉజ్వల భవిష్యత్తుకు పునాది పదవ తరగతి పరీక్షలే - న్యాయవాది పంద్రం శంకర్

నేరడిగొండ మర్చి 05(ప్రజాజ్యోతి ):

నేరడిగోండ మండలంలోని లఖంపూర్ ఆశ్రమ పాఠశాల యందు పదవ తరగతి పరీక్షలకు సిద్ధం అవుతున్న బోథ్,కుంటాల మేడిగూడ,మడగూడా,లఖంపూర్ ఆశ్రమ పాఠశాలల విద్యార్థినిలకు ఈరోజు ఐటిడిఏ ఉట్నూర్ ఆధ్వర్యంలో మోటివేషన్ తరగతులను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమనికి హాజరైన బోథ్ న్యాయవాది పంద్రం శంకర్ మాట్లాడుతూ పదవ తరగతి నుండే పై చదువులు చదువుకోవడానికి కెరీర్ గైడెన్స్ చాలా మంచి అవకాశలను విద్యార్థులకు కల్పించడం జరుగుతుందని ఈరోజు నుండే రేపు ఎం కావాలనే టార్గెట్ ని విద్యార్థులు కచ్చితంగా కలిగి ఉండాలని విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించిన రోజు మనం అనుకున్న లక్ష్యలను సాదించుకోవచ్చాని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో రాయిగూడ ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆత్రం భాస్కర్ జాతర్ల స్కూల్ ప్రధానోపాధ్యాయులు కిషన్ రెడ్డి బోథ్ బాలికల ఆశ్రమ స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఆత్రం శంకర్ తోడషం భూమన్న ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థినిలు పాల్గొన్నారు.






## తహసిల్దార్లు కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేయాలి

### -భీమ్ ఆర్మీ అసెంబ్లీ ప్రెసిడెంట్ భగత్ ప్రవీణ్

బోథ్, మార్చ్ 5 (ప్రజా జ్యోతి)

తహసిల్దార్లు మహర్ కుల ధ్రువీకరణ పత్రాలను జారీ చేయాలని భీమ్ ఆర్మీ అసెంబ్లీ అధ్యక్షుడు భగత్ ప్రవీణ్ గురువారం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సోనాల మండల కేంద్రంలో భగత్ ప్రవీణ్ సమావేశం నిర్వహించారు. అనంతరం ప్రవీణ్ మాట్లాడుతూ ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలో ఎస్సీ ఉపకులమైన మహర్ కులస్తులకు కుల ధ్రువీకరణ పత్రాలను స్థానిక ఎమ్మార్వో కార్యాలయాల్లో అందించాలని పేర్కొన్నారు. ముఖ్యంగా కుల ధ్రువకరణ పత్రాలను గూర్చి ఆర్డీవో కార్యాలయం చుట్టూ తిరగాల్సి వస్తుంది అని అదేవిధంగా విద్యార్థులకు సమయంతో పాటు ఆర్థికంగా కూడా తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని తెలిపారు. కావున ఇట్టి సమస్యను దృష్టిలో పెట్టుకొని జిల్లా పాలనధికారి ప్రభుత్వానికి మా సమస్యను తెలియజేసి స్థానిక ఎమ్మార్వో కార్యాలయంలోనే మహర్ క్యాస్ట్ వచ్చే విధంగా కృషి చేయాలని కోరారు. క్యాస్ట్ సర్టిఫికేట్ మహర్ కులస్థులకు రావడానికి ఎక్కువ సమయం పడుతున్నందున ఓ టి ఆర్ అనేది ఈ నెల 25 తేదీన చివరి డేట్ పెట్టారు కాబట్టి ఇట్టి సమస్యను దృష్టిలో పెట్టుకొని ఆ సమయాన్ని కూడా పొడిగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బత్తుల సతీష్ కుమార్, ఎరేకర్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలి




### ఐటీ డీఏ ప్రాజెక్టు అధికారి యువరాజు మర్మాట్

ఉట్నూర్, మార్చి 5,( ప్రజా జ్యోతి)



ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాన్ని అ న్ని ఆశ్రమ పాఠశాలలో పక డ్బందీగా నిర్వహించాలని స మగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మర్మాట్ పేర్కొన్నారు. గురు వారం తన క్యాంపు కార్యాల య సమీక్షా సమావేశం మం ది ం ం ల ో డిటిడిఓ,ఏటీడీవోలు హెచ్ డబ్ల్యుఓ ల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 ప్రత్యేక కా ర్యక్రమం పై ప్రాజెక్టు అధికారి సమీక్షా సమావేశం నిర్వహిం చారు. ఈ నెల 6 నుండి జూన్ 12 వరకు 99 రోజుల కార్య చరణ పై 99 రోజుల కార్యక్ర మం ప్రధానంగా 10 అంశము లపై కొనసాగుతుందని, మా ర్చి 6 నుండి 15 వరకు ఆశ్రమ పాఠశాలలోని డార్మెంటరీ, కిచె న్, ఆశ్రమ పాఠశాలలో పరిస రాలు, స్టాక్ రూములు పరిశు భ్రంగా చేయాలని, పనికిరాని పాత వస్తువులను ప్రోగు చేసి వేలం వాటి డబ్బులతో పాఠ శాలలో రిపేర్ మెయింటెనెన్స్ చేయబడుతుందని తెలిపారు. స్టాక్ రూములలో ఎలుకలు బొద్దింకలు కీటకాలు లేకుండా చూడాలని, పాడైన పప్పులు, సరుకులు, బియ్యం, జిసిసికి పంపించడం జరుగు తుంద న్నారు. ఈ ప్రక్రియలో ఏమైనా పొరపాట్లు జరిగితే ప్రధానోపా ధ్యాయులదే బాధ్యత ఉం టుందన్నారు. పాఠశాలల ఆ వరణలో ఎటువంటి చెత్తా చె దారం లేకుండా చూడాలని, ప్రతి ఆశ్రమ పాఠశాలలకు ప్రత్యేక అధికారులను నియ మించడం జరుగుతుందన్నా రు. పాఠశాలలకు జిల్లా కలెక్ట ర్ ప్రాజెక్టు అధికారి ఎప్పుడైనా తనిఖీలు చేయవచ్చని, సి బ్బంది అంకితభావం తో పని చేయాలని సూచించారు. పో టీ పరీక్షలకు అనుగుణంగా వి ద్యార్థులను గుర్తించి కాలేజీ ప్రిన్సిపల్ హెచ్ డబ్ల్యుఓ లు పీ ఎంహెచ్ఎస్ విద్యార్థులు పరీ క్షలకు హాజరయ్యే విధంగా చ ర్యలు తీసు కోవాలన్నారు. స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్స్ పిల్లలకు కల్పించుట ద్వారా ఉపాధి పొందిన వారిని చూ పించాలని తెలిపారు. పదవ తరగతి పరీక్షలు రాయ బోవు విద్యార్థినీ, విద్యార్థుల తల్లి దండ్రులతో ప్రత్యేక సమా వే శం నిర్వహించి విద్యార్థిని, వి ద్యార్థులు పరీక్షలు రాసే వి ధం గా ప్రోత్సహించాలని అన్నా రు. బడిబాట కార్యక్రమం లో భాగంగా ఏ ఒక్క విద్యార్థి నీ, విద్యార్థి బడి బయట లేకుం డా బడిలో ఉండే విధంగా చ ర్యలు తీసుకోవాలని అన్నా రు. ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు, వార్డెన్లు పాల్గొ న్నారు.

# లబ్ధిదారులకు ముందస్తుగానే 'కళ్యాణ లక్ష్మి' నగదు

### ఇచ్చిన మాటను నిలబెట్టుకు న్న మాదాపూర్ సర్పంచ్ షేక్ ఇమ్రాన్ షాదుల్ల

ఇచ్చోడ రూరల్, మార్చి 5, (ప్రజా జ్యోతి)

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను గెలిచిన తర్వాత మర్చిపోయే నాయకులు ఉ న్న ఈ రోజుల్లో ఒక సర్పంచ్ మాత్రం తాను ఇచ్చిన మాట ను ఆచరణలో పెట్టి ఆదర్శం గా నిలిచారు. పెళ్లి అవ సరా లకు ముందే 'కళ్యాణ లక్ష్మి' డబ్బులను తన సొంత జేబు నుంచి అందజేసి ఉదారత చా టుకున్నారు. వివరాల్లోకి వెళి తే ఇచ్చోడ మండలం మాదా పూర్ గ్రామ పంచాయతీ ఎన్ని కల సమయంలో ప్రస్తుత స ర్పంచ్ ఇమ్రాన్ ప్రజలకు ఒక వినూత్నమైన హామీ ఇచ్చా రు. రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద ఆడపిల్లల వివాహాల కోసం అందజేస్తున్న 'కళ్యాణ లక్ష్మి' పథకం డబ్బులు మంజూరై, లబ్ధిదారులకు చేరడానికి పెళ్లి జరిగిన తర్వాత చాలా సమ యం పడుతుందన్న విషయా న్ని ఆయన గుర్తించారు. అస లు ఖర్చుల సమయంలోనే ఆ డబ్బులు చేతికి అందితే పేద కుటుంబాలకు మరింత ఆస రాగా ఉంటుందని భావించా రు. ఈ నేపథ్యంలో తాను స ర్పంచ్‌గా గెలిస్తే లబ్ధిదారులకు పెళ్లికి ముందే తన సొంత నగ దును కళ్యాణ లక్ష్మి సాయం గా ఇస్తానని, ఆయన ఎన్నికల ప్రచారంలో హామీ ఇచ్చారు. ఆ తర్వాత ప్రభుత్వం నుంచి మంజూరైన డబ్బులను తాను తీసుకుంటానని ప్రజలకు మా టిచ్చారు. ఆయన మాటను విశ్వసించిన ప్రజలు ఆయన కు పట్టం



కట్టారు. తాజాగా, గ్రామంలోని ఒక కుటుంబంలో ఆడపిల్ల పెళ్లి జరుగుతుండ గా సర్పంచ్ ఆ కుటుంబానికి ఆర్థిక భారం కాకుండా, వివా హానికి ముందే కళ్యాణ లక్ష్మి మొత్తాన్ని ముందస్తుగా అంద జేసి తన చిత్తశుద్ధిని నిరూపిం చుకున్నారు. సరిగ్గా అవసర మైన సమయానికి ఆదుకున్న సర్పంచ్ పట్ల లబ్ధిదారులతో పాటు గ్రామస్తులు సైతం హ ర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇచ్చి న మాట తప్పని నాయకుడి గా ఆయనపై సర్వత్రా ప్రశంస లు కురుస్తున్నాయి. ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియ ర్ నాయకులు షాదుల్లా, గ్రా మ పెద్దలు మేకల శ్రీనివాస్ మహామ్మద్ అస్లాం, నాయకు లు వినాయక్ రావు, లబ్ధిదా రులు, నార లస్మన్న తదితరు లు ఉన్నారు.

# ఉన్నత లక్ష్యం కోసం ప్రతి విద్యార్థి శ్రమించాలి












**ఆశ్రమ పాఠశాల విద్యార్థుల కోసం ఇగ్నైట్ యువర్ డ్రీమ్స్ అమలు**
**ఐటీడీఏ పీవో యువరాజ్ మార్మట్**
**ఆశ్రమ పాఠశాల విద్యార్థుల ను ఉద్దేశించి మాట్లాడుతున్న పి ఓ యువరాజ్ మార్మాట్**
**ఇగ్నైట్ యువర్ డ్రీమ్స్ కర ప త్రాలను విడుదల చేసిన పి ఓ యువరాజ్ మార్మట్, అద నపు ఎస్పీ మౌనిక, అధికారు లు**

**ఉట్నూర్, మార్చి 5 (ప్రజా జ్యోతి)**

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ని గిరిజన ఆశ్రమ పాఠశాల లో విద్యను అభ్యసించే విద్యా ర్థులు ఉన్నత లక్ష్యం దృష్టిలో పెట్టుకుని శ్రమించి ఉన్నత వి ద్యావంతులు కావాలని ఐటి డిఏ పిఓ యువరాజ్ మార్మట్ అన్నారు. గురువారం ఉట్నూ రులోని పిఎ ఆర్ సి లో ఇగ్ని ట్ యువర్ డ్రీమ్స్ మోటివే షన్, కెరియర్ గైడెన్స్ కార్యక్ర మాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఐటీడీఏ పరిధిలోని ఒక్క 124 గిరిజన బాలల, బా లికల ఆశ్రమ పాఠశాలలతో పాటు గిరిజన వసతి గృహాల లో పదవ తరగతి చదువుతు న్న విద్యార్థులు,పదో తరగతి వార్షిక పరీక్షలకు భయపడ కుండా ఆత్మవిశ్వాసంతో పరీ క్షలకు సిద్ధం కావాలన్నారు. ప దో తరగతి పరీక్షలలో ఫస్ట్ గ్రే డ్ లో ఉత్తీర్ణ సాధించి, పదో తరగతి తర్వాత కోర్సులు ఉంటాయని, ఉద్యోగ అవకా శాలు, లక్ష్యం ఏర్పరుచు కో వాలో సాధన ఏ విధంగా చే యాలనే మార్గాలను వివరిం చేందుకు ఇగ్నైట్, యువర్ డ్రీమ్స్ కార్యక్రమం ఎంతో ఉ పయోగపడుతుందని గుర్తిం చి ఈ కార్యక్రమాన్ని ప్రారం భించామని పిఓ అన్నారు.ఈ సందర్భంగా ఉద్యోగులచే మోటివేషన్ కార్యక్రమాన్ని ఏ ర్పాటు చేయించారు.జిల్లా అదనపు ఎస్పీ మౌనిక మా ట్లాడుతూ పదో తరగతి చదు వుతున్నప్పటి నుండి ఉన్నత లక్ష్యంతో ఏకాగ్రతతో చదివితే ఉన్నత లక్ష్యం ను చేరుకుంటా మని అన్నారు.ఈ కార్యక్రమం లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అదనపు అధికారి డాక్టర్ కుడి మేత మనోహర్, ఐటిడిఏ వి ద్యాశాఖ డిప్యూటీ డిఇఓ గో డం చందన్, ఐటీడీఏ ఇంజ నీ రింగ్ విభాగం డిప్యూటీ ఈ ఈ శివ ప్రసాద్, న్యాయవాది జగ న్, హెచ్ఎం ప్రకాష్ రాథోడ్ లతో పాటు జిల్లాలోని వివిధ ఆశ్రమ పాఠశాల బాలికలు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా సీసీటీవీ కెమె రాల ఏర్పాటు ఒక ఉద్యమం లా కొనసాగాలి







**జిల్లా వ్యాప్తంగా కెమెరాల ఏ ర్పాటుకు ముందుకు రావాలి**
**కమాండ్ కంట్రోల్ సెంటర్ లో 37 కెమెరాల ప్రారంభం**
**ఆదిలాబాద్ మున్సిపాలిటీ ప రిధి లో 250 కెమెరాలతో ని ఘా**
**ఒక కెమెరా వందమంది పోలీ సు లతో సమానం**
**నేరాలు, దొంగతనాలు జరగ కుండా 24 గంటల పర్యవేక్షణ**
**37 కెమెరాలను అందించిన ఆదిలాబాద్ ఇండియన్ మెడి కల్ అసోసియేషన్**
**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 5, (ప్రజా జ్యోతి)**

జిల్లా వ్యాప్తంగా సిసిటీవీ కెమె రాల ఏర్పాటు ఒక ఉద్యమం లా కొనసాగాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ పి లుపునిచ్చారు. గురువారం ఆదిలాబాద్ పట్టణంలో ఇం డియన్ మెడికల్ అసోసియే షన్ సంయుక్తంగా అందజేసిన 37 (21 నూతన ం 16 రిపేర్ చేసిన కెమెరాలను) కెమెరాల ను జిల్లా ఎస్పీ అధికారులు డాక్టర్ల సమక్షంలో ప్రారంభిం చారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఒక కె మెరా 100 మంది పోలీసుల తో సమానంగా విధులను ని ర్వర్తిస్తుందని, 24 గంటలు ప ర్యవేక్షణతో దొంగతనాలను నేరాలను, ఘోరాలను అరిక ట్టవచ్చని, ఒకవేళ జరిగిన వా టిని ఛేదించవచ్చని ప్రతి ఒక్క రూ సీసీటీవీ కెమెరాలను ఏ ర్పాటు చేసుకునే విధంగా ముందుకు రావాలని పిలుపు నిచ్చారు. పట్టణంలో నూత నాంశంగా ఎన్నికైన వార్డు కౌ న్సిలర్లు తమ వార్డులలో కనీ సం 10 కెమెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా, అదే విధం గా గ్రామాలలో ఎన్నికైన నూత న



సర్పంచులు తమ గ్రామా లలో కెమెరాలను ఏర్పాటు చేసుకొని నేరాలను జరగకుం డా అడ్డుకోవడానికి, ఒకవేళ జరిగిన నేరాలలో నిందితుల ను పట్టుకోవడంలో సీసీటీవీ కెమెరాలు కీలక పాత్ర పోషి స్తాయని తెలిపారు. పట్టణం లో ప్రస్తుతం 250 కెమెరాలు పనిచేస్తున్నట్లు తెలిపారు. క మాండ్ కంట్రోల్ సెంటర్ రిజ ర్వ్ సబ్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యం లో ముగ్గురు సిబ్బందితో 24 గంటలు పర్యవేక్షణతో కొన సా గుతుందని తెలిపారు. నూతనంగా ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాలను బస్టాండ్ నందు, రైల్వే స్టేషన్ నందు, మహాలక్ష్మి వాడ, రిమ్స్ ప్రాంగణాల నందు ఏర్పాటుచేయడం జరిగిందని తెలిపారు. వ్యాపార సంస్థల సంఘాలు, ఇతర సంఘాలు సిసిటివి కెమెరాల ఏర్పాటుకు జిల్లా పోలీసులతో సహాయ సహకారాలు అందించాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం ఉన్న మొత్తం సీసీటీవీ కెమెరాలను హైదరాబాద్లోని కమాండ్ కంట్రోల్స్ సెంటర్ కు అనుసంధానం చేయడం జరిగిందని, సీసీటీవీ కెమెరాలు ప్రజల రక్షణ, భద్రత, బాధ్యతలను చేసే పోలీసులకు ఎంతగానో ఉపయోగపడతాయి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, పట్టణ సిఐలు బి సునీల్ కుమార్, కె నాగరాజు, ఐఎంఏ అధ్యక్షుడు వెంకటరెడ్డి, డాక్టర్లు, రిమ్స్ ఆసుపత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వైద్య శాఖ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం




### హెచ్ ఈ ఓ పవర్ రవీందర్

**నేరడిగొండ మర్చి 05( ప్రజాజ్యోతి ):**

నేరడిగొండ మండలంలో ఈరోజు తేదీ 06/03/2026 రోజున ఆరోగ్యశాఖ డి ఎం హెచ్ ఓ ఆధ్వర్యంలో మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అదిలాబాద్ రిమ్స్ వైద్య నిపుణులచే మెగా వైద్య శిబిరం నిర్వహించబడుతుంది. కావున మండలంలోని పరిసర ప్రాంత ప్రజలు ఇట్టి వైద్య శిబిరాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. ఇందులో ముఖ్యంగా ప్రసూతి మరియు స్త్రీ ఆరోగ్య నిపుణులు, పిల్లల వైద్యనిపుణులు, నేత్ర వైద్య నిపుణులు,కీళ్ల మరియు ఎముకల వైద్య నిపుణులు,జనరల్ మెడిసన్ డాక్టర్లచే చికిత్సలు అందజేయబడతాయి.కాబట్టి మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు రక్తహీనతతో బాధపడుతున్న వారు కడుపునొప్పితో బాధపడుతున్న వారికి టీవీ స్కానింగ్ చేయించి మందులు పూర్తిగా ఉచితంగా ఇవ్వబడును రోగులు ఇట్టి ఉచిత వైద్య శిబిరాన్ని వినియోగించుకోవాలని నేరడిగొండ పి హెచ్ సి ,పవర్ రవీందర్ హెచ్ ఈ ఓ తెలిపారు.

# విద్యుత్ శాఖలో ఆర్టిజన్ల కార్మికుల సమ్మె బాట



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 05,ప్రజా జ్యోతి**

విద్యుత్ సంస్థ లో సేవలు అందిస్తున్న వివిధ కేటగిరి సిబ్బందిని గత 2017న జూలైలో నాటి రాష్ట్ర ప్రభుత్వం ఆర్టిజన్ కార్మికుల గుర్తించింది రెగ్యులర్ పే స్కేల్, ఫేస్ పేస్లిప్, అర్జిత సెలవులు వంటి లబ్ధి కలిపిస్తున్నారు. దీనివల్ల రెగ్యులర్ ఉద్యోగులతో పోల్చితే వీరికి చెల్లించే జీతభత్యాలలో భారీ వేత్యాసం ఉంటుంది తమ సమస్యలను పరిష్కరించేందుకు 9 సంఘాలతో కలిసి కార్మికులు సమ్మె బాట సిద్ధమవుతున్నారు. జిల్లాలో ఫీజు ఆఫ్ కాలుకు అటెండ్ అయ్యే అన్ మ్యాడ్ కార్మికులు మరియు మీటర్ రీడర్స్ కార్మికులకు వీరికి ఆర్టిజన్ కార్మికుడిగా గుర్తించాలని కోరుకుంటున్నారు.సమ్మె భాగంగా సంతకాల సేకరణ చేపట్టారు.ఈ నెల 10న హైదరాబాద్ మింట్ కాంపౌండ్ లోని ఎస్పీడీసీఎల్ కార్యాలయం ఎదుట నిర్వహిస్తున్నట్లు,అదే రోజున యాజమాన్యానికి సమ్మె నోటీసు అందజేస్తామని తెలిపారు.ఆర్టిజన్ గా గుర్తించి 8 సంవత్సరాల దాటిన ఇప్పటివరకు స్టాండింగ్ రూల్స్ ప్రకారం యాజమాన్యం తమ గ్రేడ్ మార్పు చేయడం లేదు విద్యార్హతను బట్టి కన్వర్షన్ చేయాలేదని అందుకే మెరుపు సమ్మె కైనా సిద్ధమేనని జిల్లా కన్వీనర్ సైదు రాజు అన్నారు.ఆయన వెంట నిరంజన్,వెంకటేష్,అశ్వక్,వసీం, లింగన్న, సంగం శ్రీనివాస్. మధు తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఆదిలాబాద్‌లో మంత్రి జూపల్లి కృష్ణారావు పర్యటన

### ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక పై జిల్లా కలెక్టర్లతో సమీక్ష
### ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపి ణీ
### పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం

**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 5 (ప్రజా జ్యోతి)**

పర్యాటక, సాంస్కృతిక, ఎ క్సైజ్ శాఖ మంత్రి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జీ మంత్రి జూపల్లి కృష్ణారావు శు క్రవారం (మార్చి 6) ఆది లాబాద్ జిల్లాలో పర్యటించ నున్నారు. ఉదయం 10 గంట లకు నెరడిగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 'ప్రజా పాల న – ప్రగతి ప్రణాళిక'లో భాగం గా స్పెషలిస్ట్ క్యాంపు ను ఆ యన ప్రారంభిస్తారు. అనంత రం 11 గంటలకు ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయ స మావేశ మందిరంలో నిర్వహిం చే సన్నాహక సమావేశంలో పాల్గొంటారు.

**వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లతో సమీక్ష**

నిర్మల్, మంచిర్యాల, కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాల కలెక్ట ర్లు, ప్రజాప్రతినిధులతో ఆయా జిల్లాల ఐడీఓసీల నుంచి ఉద యం 11 గంటల నుంచి మ ధ్యాహ్నం 1 వరకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంత్రి సమీ క్ష నిర్వహిస్తారు. ఈ సందర్భం గా 'ప్రజా పాలన – ప్రగతి ప్ర ణాళిక' 99 రోజుల యాక్షన్ ప్లాన్‌పై



అధికారులకు ఆయన దిశానిర్దేశం చేయనున్నారు. అ నంతరం ఇందిరమ్మ ఇళ్ల ప్రొ సీడింగ్స్ ల ను లబ్ధిదారులకు పంపిణీ చేస్తారు.

**పర్యటన వివరాలు:**

మధ్యాహ్నం 1:55 గంటలకు: ఆదిలాబాద్ మహాలక్ష్మివాడ లో ఇందిరమ్మ ఇళ్లు గృహ ప్ర వేశ కార్యక్రమంలో పాల్గొంటా రు. మధ్యాహ్నం 2:30 గంట లకు సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షి యల్ స్కూల్‌లో అదనపు డా ర్మిటరీ భవనాన్ని ప్రారంభిస్తా రు. మధ్యాహ్నం 3:30 గంట లకు బేల మండలం ధోప్తాల గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల గృ హప్రవేశ కార్యక్రమానికి హాజ రవుతారు.

# శ్రామిక మహిళా దినోత్సవాన్ని విజయవంతం చేద్దాం

### మాజీ మంత్రి జోగు రామన్న
### వాల్ పోస్టర్ లో ఆవిష్కరణ

**ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 5, (ప్రజా జ్యోతి)**

పురుషులతో సమానంగా మ హిళలు అన్ని రంగాల్లో రాణి స్తూ తమదైన గుర్తింపు సాధిం చాలని మాజీమంత్రి జోగు రా మన్న అన్నారు. తుడుం దెబ్బ ఆధ్వర్యంలో ఈనెల 8న నిర్వ హించే అంతర్జాతీయ శ్రమిక మహిళ దినోత్సవానికి సం బంధించిన వాల్ పోస్టర్లను గురువారం ఆయన ఆవిష్క రించారు. అంతకుముందు తుడుం దెబ్బ నాయకులు జోగు రామన్నను మర్యాద పూర్వకంగా కలిసి దినోత్సవ వేడుకలకు హాజరు కావవాల ని ఆహ్వాన పత్రికను అందిం చారు. ఈ సందర్భంగా మాజి మంత్రి జోగు రామన్న మాట్లా డుతూ పట్టణంలోని కొము రంభీం కాలనీలో తుడుందె బ్బ ఆధ్వర్యంలో అంతర్జాతీ య శ్రమిక మహిళ దినోత్సవంనిర్వహించనున్నారని తెలిపా రు.

శ్రమిక మహిళలందరికి క నీసం ఇప్పటికైన విముక్తి కల గలని, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ఐక్యతను చాటాలని సూచించారు. ఈ కార్యక్రమం లో తుడుం దెబ్బ నాయకులు గొడం గణేష్, రేణుక, వెట్టి మనోజ్, సలాం వరుణ్, ఊక ఇందిరా, మెస్రం పరమేశ్వర్, కుమ్రా శ్రీనివాస్, కుమ్రా రాజు, గెడం రాము, మడావి శామ్ రావ్, విష్ణు, నాయకులు నా రాయణ మెట్టు ప్రహ్లాద్, బుట్టి శివ కుమార్, పండ్ల శీను, లిం గారెడ్డి తదితరులు పాల్గొన్నా రు.




# బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని కలిసిన మున్సిపల్ చైర్మన్

### ఎమ్మెల్యే రామరావ్ పటేల్ తో వెళ్లి ప్రముఖులతో భేటీ
### డిప్యూటీ సిఎం భట్టి కుమారు డి వివాహానికి హాజరైన ఎమ్మె ల్యే, మున్సిపల్ చైర్మన్

**ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 5, (ప్రజా జ్యోతి)**

ఎమ్మెల్యే పవార్ రామరావ్ ప టేల్ వెంట మున్సిపల్ చైర్మన్ తుమొల్ల దత్తాత్రి వెళ్లి పలువు రు ప్రముఖులను కలిశారు. బి జె పి రాష్ట్ర అధ్యక్షులు రాం చంద్రరావ్, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తో మర్యాద పూర్వక భేటీ కావడం తో మున్సిపల్ చైర్మన్ ను వారు శాలువా తో సత్క రించి, అభినందనలు తెలియ జేశారు. అనంతరం మున్సిప ల్ అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ శ్రీదే వి ని కలిశారు. డిప్యూటీ సి ఎం భట్టి విక్రమార్క కుమారు డి వివాహ వేడుకలకు హాజర య్యారు. ఎమ్మెల్యే, మున్సి ప ల్ చైర్మన్ లు భైంసా పట్టణ అభివృద్ధి కి కావాల్సిన నిధు లు, ఇతర అంశాలను మంత్రు లకు వివరించారు. మున్సిపల్ చైర్మన్ హోదాలో మెదటి సారి తుమొల్ల దత్తాత్రి ఎమ్మెల్యే తో వెళ్లి పలువురిని కలవడం ప్రా ధాన్యత సంతరించుకుంది.



# అతివలకు ఆదిలాబాద్ "షీ టీం" అండ

**ప్రతిరోజు ఆకతాయిల కై హాట్స్పాట్ లలో ఆకస్మిక తనిఖీ లు**
**పోలీసు అక్క సమాచారంతో బాల్యవివాహాల నిలిపివేత**
**పాఠశాల, కళాశాల విద్యార్థిని లకు సైబర్ క్రైమ్, మహిళల వేధింపులపై "పోలీసు అక్క" ద్వారా ప్రత్యేక అవగాహన**
**మహిళలు ఎలాంటి అత్యవస ర పరిస్థితిలోనైనా డయల్ 100 లేదా 8712659953 నెంబ ర్ కి సంప్రదించవచ్చు**
**జిల్లా వ్యాప్తంగా 46 అవగాహన కార్యక్రమాల నిర్వహణ**
**"షీ టీం" నెలరోజుల నివేదిక విడుదల**
**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**



ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 5, (ప్రజా జ్యోతి)
ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా అతివలకు అండగా ఆదిలా బాద్ షీ టీం బృందం 24 గంట లు సేవలందిస్తుందని జిల్లా ఎ స్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలియజేశారు. గురువారం స్థానిక పోలీస్ ముఖ్య కార్యా లయం లో ఒక ప్రకటన విడు దల చేస్తూ ఆదిలాబాద్ షీ టీం బృందం చే నిర్వహించబడు తున్న నెలరోజుల నెలవారి నివేదికను విడుదల చేశారు. గత నెలలో జిల్లా వ్యాప్తంగా ఆదిలాబాద్ షీ టీం బృందాని కి 54 ఫిర్యాదులు అందడం జరిగింది, షీ టీం ద్వారా 61 సందర్భాలలో కౌన్సిలింగ్ కార్యక్రమాల ద్వారా మహిళ లకు సేవలు అందించినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా "పోలీసు అక్క" అనే కార్యక్ర మంలో ద్వారా పాఠశాలల్లో, కళాశాలలో విద్యార్థినీ విద్యా ర్థులకు బాల్య వివాహాలు, సైబర్ క్రైమ్ ద్వారా మోసపో తున్న సంఘటనలపై వివరిం చారు. జిల్లా వ్యాప్తంగా 118 హాట్స్పాట్లను ఆకస్మికంగా త నిఖీ చేస్తూ మహిళల వేధింపు లను అరికట్టడానికి తమ వం తు పాత్ర ను ఆదిలాబాద్ షీ టీమ్ బృందం నిర్వహిస్తున్న ట్లు తెలిపారు. హాట్స్పాట్ లో తనిఖీ సందర్భంగా 53 రెడ్ హ్యాండెడ్ వ్యక్తులను పట్టుకొ ని కౌన్సెలింగ్ ద్వారా, 52 పెట్టి కేసుల ద్వారా అరికట్టడం జరి గిందని తెలిపారు. ముఖ్యంగా జిల్లాలో షీ టీం పై నమ్మకంతో "పోలీసు అక్క" అనే కార్యక్ర మం ద్వారా పాఠశాల విద్యార్థి నిలు, బాధితులు స్వయంగా సమాచారం అందిస్తూ ఉండ డంతో బాల్య వివాహాలను ని లిపివేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో 2 ఎఫ్ ఐ ఆర్ కేసు లను నమోదు చేయ డం జరిగిందని తెలిపారు.ము ఖ్యంగా షీ టీం బృంద సభ్యు లకు అతివలు మోస పోతు న్న, బాధింపబడుతున్న సంద ర్భాలలో ముఖ్యమైనది పెళ్లికి మునుపు ప్రేమ పేరుతో కొంద రు ప్రేమికులు ఫోటోలు వీడి యోలు తమ సరదా కోసం తీ స్తూ తదుపరి ప్రేమ విఫలమై న కారణంగా మహిళలకు బ్లా క్మెయిలింగ్ చేస్తూ, వేధింపులు చేస్తూ ఉండడం జరుగుతుం దని, వాటిపట్ల మహిళలు, వి ద్యార్థులు అప్రమత్తంగా ఉం డాలని, ఎలాంటి చెడు మార్గం లో పయనించకుండా, సక్ర మంగా ఉండాలని సూచించా రు. అదేవిధంగా "షీ టీం" బృం దం ఆదిలాబాద్ జిల్లా లో 24 గంటలు సేవలందిస్తుందని దీ నికి తోడు జిల్లాలో భరోసా కేం ద్రం ప్రారంభమైందని తెలిపా రు. షీ టీం బృందాన్ని సంప్ర దించాలంటే డయల్ 100 లేదా 8712659953 నంబర్ కు సంప్రదించవచ్చని తెలిపా రు. ముఖ్యంగా విద్యార్థులు సోషల్ మీడియా పట్ల అవగా హనతో ఉండాలని, సోషల్ మీడియా లో ఉన్న వ్యక్తిగత సమాచారాన్ని ఇతరులకు చే రకుండా నూతన పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలని సూ చించారు. షీ టీం బృంద స భ్యులు బి సుశీల, వాణిశ్రీ సి బ్బంది తదితరులు పాల్గొన్నా రు

# ఘరానా "ఖి-లేడీ" అరెస్ట్

**డబుల్ రిజిస్ట్రేషన్" మోసం కేసులో నిందితురాలు అరెస్ట్**
**రియల్ ఎస్టేట్ పేరుతో మోసా లు చేస్తున్న నిందితురాలు**
**ఒకే ప్లాటును పలుమార్లు అ మ్మి మోసానికి పాల్పడుతు న్న మహిళ**
**మావల సీఐ కర్రె స్వామి**

మావల, మార్చి 5, (ప్రజా జ్యోతి)
చింతలపల్లి ఆశా లత ఏ ఆశ లత చింతలపల్లి (62), మావ ల గ్రామ పరిధిలో ఒకే ప్లాట్ను పలుమార్లు అమ్మి పలువురిని మోసం చేసిన కేసులో కీలక నిందితురాలు చింతలపల్లి అశ్లతా ఏ ఆశలత చింత ల ప ల్లి (62) ను మావల పోలీసు లు అరెస్ట్ చేశారు.వివరాల్లోకి వెళ్తే, రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగి షేక్ ఇక్బాల్ అహ్మద్ ఇచ్చిన ఫి ర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. 2013 సంవత్సరంలో మావల గ్రా మంలోని సర్వే నం.175లోని ప్లాట్ నం.23ను నిందితురా లు ?1,10,000కు రిజిస్ట్రేషన్ అగ్రిమెంట్ కమ్ జిపిఏ ద్వారా అమ్మింది. అయితే అదే ప్లాట్ ను ఇప్పటికే 1996లో డా. మ హేష్ అనే వ్యక్తికి విక్రయించిన ట్లు సబ్ రిజిస్ట్రార్ కార్యాల యం రికార్డుల ద్వారా వెల్లడైం ది.నిందితురాలు తన భర్తతో కలిసి సుమారు 30 సంవత్స రాల క్రితం సర్వే నం.175లో లేఔట్ రూపొందించి 1996లో ప్లాట్లను అమ్మిన తర్వాత, అ దే ప్లాట్లను మళ్లీ మళ్లీ ఇతరు లకు అమ్ముతూ అక్రమంగా డ బ్బులు సంపాదించినట్లు వి చారణలో వెల్లడైంది. బాధితు లు ప్రశ్నించిన సందర్భాల్లో డ బ్బులు తిరిగి ఇవ్వకుండా బె దిరింపులకు పాల్పడినట్లు తెలిసింది. పోలీసులు 1996 లో జరిగిన అసలు అమ్మకాల రిజిస్ట్రేషన్ పత్రాలు, తరువా త జరిగిన మోసపూరిత రిజి స్ట్రేషన్ల ధృవీకృత ప్రతులు త దితర కీలక ఆధారాలను స్వా ధీనం చేసుకున్నారు. నింది తురాలు మావల పోలీస్ స్టేష న్లో నమోదైన క్రైం.నెం. 162/2023, 517/2025, 564/2025, 565/2025, 699/2025 వంటి కేసుల్లో కూడా నిందితురాలిగా ఉన్న ట్లు పోలీసులు తెలిపారు.ఈ మేరకు నిందితురాలిపై బీఎన్ఎస్ సెక్షన్ 420, 467, 468, 471 తీ/ఫ 34 కింద కేసు న మోదు చేసి గురువారం ఆది లాబాద్ జ్యూడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ (పిసిఆర్) కో ర్టులో హాజరుపరచగా న్యా యస్థానం రిమాండ్కు పంపిం ది.ఈ సందర్భంగా మావల పోలీస్ ఇన్స్పెక్టర్ మాట్లాడు తూ రియల్ ఎస్టేట్ లావాదే వీల్లో ప్రజలు కనీసం 30 సంవ త్సరాల లింక్ డాక్యుమెంట్లు, ఎంకంబ్రెన్స్ సర్టిఫికెట్ (ఈసీ) పరిశీలించి జాగ్రత్తగా కొనుగో లు చేయాలని సూచించారు.

## నేడు ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే ,
# నిర్మల్ జిల్లా డిసిసి అధ్యక్షులు వెడ్మ బొజ్జు పటేల్ పర్యటన

ఖానాపూర్ మార్చి 5 (ప్రజాజ్యోతి )
ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులువెడ్మ బొజ్జు పటేల్ నేడు పలు ప్రాంతాల్లో పర్యటించనున్నారు నియోజకవర్గంలో సుమారు పది రోజుల సుదీర్ఘంగా పర్యటించకుండా డిసిసి అధ్యక్షుల శిక్షణ తరగతుల్లో పాల్గొన్న అనంతరం నేడు నియోజకవర్గంలో లోనిపలు ప్రాంతాల్లో ఎమ్మెల్యే పర్య దించడం పట్ల అధికారులతో పాటు పార్టీ వర్గాలు నాయకులు శ్రేయభిలాషులు ఎమ్మెల్యేలు కలిసి ఎందుకు ఆసక్తిగా ఉన్నారు పర్యటన వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి ఉదయం 9 గంటలకు ఉట్నూర్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేస్తారని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పిఆర్ఓ తెలిపారు ఉదయం 10 గంటలకు ఇంద్రవెల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో సిరికొండ ఇంద్రవెల్లి మండలాల లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ షాది ముబారక్ చెక్కులు పంపిణీ చేస్తారు ఉదయం 10:30 నిమిషాలకు ఇంద్రవెల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలు ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో రైతులకు ప్లాస్టిక్ క్రేట్స్ వెర్మీ కంపోస్ట్ యూనిట్లు పంపిణీ చేస్తారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ ఇంద్రవెల్లి పట్టణ అధ్యక్షులు జహీర్ నీ పరామర్శిస్తారు (తల్లి మరణించినారు). ఉదయం 11:30 నిమిషాలకు ఆదిలాబాద్ పట్టణ కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో జరుగు ప్రిపరేటరీ (ప్రజా పాలన ప్రణాళిక సమావేశానికి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు తో హాజరవుతారు. సాయంత్రం 6 గంటలకు ఉట్నూర్ పట్టణంలోని జామ మస్జిద్ లో ఇఫ్తార్ విందులో ముఖ్యఅతిథిగా పాల్గొంటార నీ పార్టీ వర్గాలు తెలియజేశాయి ఈ మేరకు అధికారులు అనధికారులు పార్టీ ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొనవలసిందిగా కోరారు

